To get free Live Classes, Materials Scan this QR Code & Download our Adda247 App

**05** సెప్టెంబర్ **2023**

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాంతీయ వార్తలు

<table>
<tr><td>వైజాగ్ ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ (VICT)</td><td>వార్తలు: వైజాగ్ ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ (VICT) 4 సెప్టెంబర్ 2023న ప్రారంభించబడింది.<br><br>ప్రధానాంశాలు:<br>● విశాఖపట్నంలో VICTని ప్రారంభించారు.<br>● ఇది క్రూయిజ్ టూరిజం డిమాండ్‌ను తీర్చగలదు.<br>● ఇది విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (VPA) మరియు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ మధ్య సహకార ప్రాజెక్ట్.<br>● VICT రూ.96.05 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేయబడింది మరియు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఇందులో రూ.38.50 కోట్ల వాటాను కలిగి ఉంది.</td></tr>
<tr><td>ఆంధ్రప్రదేశ్‌లో 1.23 లక్షల కోట్ల ఓడరేవు కార్యకలాపాలు కలవు.</td><td>వార్తలు: ఆంధ్రప్రదేశ్‌లో 1.23 లక్షల కోట్ల ఓడరేవు కార్యకలాపాలు నిర్వహించబడుతున్నాయి.<br><br>ప్రధానాంశాలు:<br>● 1.23 లక్షల కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లో పోర్టు కార్యకలాపాలు జరుగుతున్నాయని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ తెలిపారు.<br>● వీటితో 113 ప్రాజెక్టులు చేపడుతున్నారు<br>● ఇందులో ఇప్పటి వరకు 36 ప్రాజెక్టులు పూర్తయ్యాయి.</td></tr>
<tr><td>ఆలివ్ రిడ్లీ తాబేళ్లకు ప్రత్యేక రక్షణ</td><td>వార్తలు: అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్లను కాపాడేందుకు కృష్ణా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.<br><br>ప్రధానాంశాలు:<br>● ఈ తాబేళ్లను వేటాడితే వన్యప్రాణి చట్టం 1972 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.<br>● ఆలివ్ రిడ్లీ తాబేళ్లలో 7 జాతులు ఉన్నాయి. వాటిలో జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లలో 5 జాతులు ఉండగా, మన దేశంలో రెండు జాతులు ఉన్నాయి.<br>● ఆలివ్ రిడ్లీ తాబేళ్లు ఒడిశా తీరంలో పుష్కలంగా ఉన్నాయి, తరువాత ఆంధ్రప్రదేశ్ తీరంలో ఉన్నాయి.<br><br>
<br><br>కాకినాడ జిల్లా ఉప్పాడ తీరం, హోప్ ఐలాండ్, కోరంగి అభయారణ్యం, కృష్ణా జిల్లా కోడూరు మండలం</td></tr>
</table>



Adda247 Telugu Official
7678266017/7678257460

| | |
|---|---|
| | పాలకాయతిప్ప నుంచి నాగావలంక మండలం జింకపాలెం, బాపట్ల జిల్లా సూర్యలంక, నిజాంపట్నం తీర ప్రాంతాల్లో ఆలివ్ రిడ్లీ తాబేళ్లు ఎక్కువగా ఉన్నాయి. |
| సీతమ్మ కొండ మీద హర్ శిఖర్ తిరంగా ఎగురవేయబడింది<br> | వార్తలు: సీతమ్మ కొండపై హర్ శిఖర్ తిరంగా<br>ప్రధానాంశాలు:<br>• అర్మ కొండ లేదా సీతమ్మ కొండ, తూర్పు కనుమల ఉత్తర భాగంలో మరియు గోదావరి నది పరీవాహక ప్రాంతంలో ఉన్న పర్వత శిఖరం.<br>• ఇది ఆంధ్ర ప్రదేశ్‌లోని పాడేరు గ్రామానికి ఉత్తరాన మాడుగుల కొండ ఉప పరిధిలో ఉంది.<br>• 1,680 మీటర్లు (5,510 అడుగులు), అర్మ కొండ లేదా సీతమ్మ కొండ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎత్తైన పర్వత శిఖరం.<br><br>హర్ శిఖర్ తిరంగా<br><br>• హర్ శిఖర్ తిరంగా ప్రచారం అనేది భారతదేశంలోని మొత్తం 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్రపాలిత ప్రాంతాలలోని ఎత్తైన శిఖరాలపై జాతీయ జెండాను ఎగురవేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం.<br>• భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75వ వార్షికోత్సవం జరుపుకునే ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ ప్రచారాన్ని 2023లో ప్రారంభించారు.<br>• ఈ ప్రచారానికి నేషనల్ అడ్వెంచర్ ఫౌండేషన్ (NAF) మరియు ఇండియన్ మౌంటెనీరింగ్ ఫౌండేషన్ (IMF) నాయకత్వం వహిస్తున్నాయి. ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలోని ఎత్తైన శిఖరాలపై జెండాను ఎగురవేయడానికి అనుభవజ్ఞులైన పర్వతారోహకులు మరియు అధిరోహకుల బృందాన్ని ఎంపిక చేస్తున్నారు. |
| కొత్త ఇ - బస్సులు<br> | వార్తలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరిన్ని ఈ-బస్సులను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది.<br><br>ప్రధానాంశాలు:<br>• కొత్తగా 1500 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టనున్నారు.<br>• కేంద్ర ప్రభుత్వానికి చెందిన కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (CESL)సహకారంతో RTC ఈ బస్సులను తీసుకురానుంది.<br>• ఎలక్ట్రిక్ బస్సు అంటే గ్యాసోలిన్ లేదా డీజిల్ ఇంజిన్ కు బదులుగా ఎలక్ట్రిక్ మోటారుతో నడిచే బస్సు. వాయు కాలుష్యం మరియు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించే మార్గంగా ఎలక్ట్రిక్ బస్సులు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. |
| వ్యవసాయ ట్రాక్టర్ల విక్రయంలో భారీ వృద్ధి. | 2021-2022తో పోలిస్తే వ్యవసాయ ట్రాక్టర్ల కొనుగోళ్లు భారీగా పెరిగాయి.<br>• 84.14% సంచిత వృద్ధి నమోదైంది.<br>• వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మరింత ఆదాయాన్ని అందించాలనే లక్ష్యంతో వైయస్ జగన్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. |

<table>
<tr>
<td>ఆదిత్య ఎల్ 1<br>
</td>
<td>వార్తలులు: ఆదిత్య L1 మొదటి కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించించింది.<br><br>ప్రధానాంశాలు:<br><ul><li>ఆదిత్య L1 అనేది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన సోలార్ మిషన్. సూర్యుని వాతావరణం, భూవాతావరణంపై దాని ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి దీనిని రూపొందించారు.</li><li>ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఆదిత్య L1 ప్రయోగం జరిగింది.</li><li>ఆదిత్య L 1 కు హిందూ దేవుడైన సూర్యుడి పేరు పెట్టారు. సూర్యుని గురించి వివరంగా అధ్యయనం చేసిన మొదటి భారతీయ మిషన్ ఇది.</li></ul></td>
</tr>
</table>




***Copyright © by Adda247***

*All rights are reserved. No part of this document may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording or otherwise, without prior permission of Adda247.*